తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

6 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 170

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం

హైదరాబాద్,తరంగాలు

యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన

-మిగతా 3 లో



లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక మొబైల్ యాప్

# పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతాం..



- ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం
- అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత
- వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం

హైదరాబాద్,తరంగాలు

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో..

-మిగతా 3 లో



## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం

ముంబై, తరంగాలు

ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం

-మిగతా 3 లో



## భారత్, చైనా మధ్య దౌత్యచర్చలు

సరిహద్దులో శాంతిపై ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ,

సరిహద్దులో శాంతియుత పరిస్థితులు కొనసాగేలా చూడడమే ప్రధాన అజెండాగా భారత్?, చైనా దౌత్య చర్చలు జరిపాయి. ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలకు అనుగుణంగా సరిహద్దు నియంత్రణ చర్యలు కొనసాగించాలని తీర్మానించాయి.

-మిగతా 3 లో

# రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!




## మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్

- హరీష్‌తో పాటు కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- మా నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం..
- తక్షణం విడుదల చేయాలి
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, తరంగాలు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి

-మిగతా 3 లో



## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన

న్యూఢిల్లీ, తరంగాలు

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు

-మిగతా 3 లో

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు




హైదరాబాద్, తరంగాలు

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ

-మిగతా 3 లో

## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

- ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్




శ్రీహరికోట, తరంగాలు

పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను

-మిగతా 3 లో

# సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట.. మహిళ మృతి



**హైదరాబాద్, తరంగాలు**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ప్రీమియర్ షో సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) తీవ్రంగా గాయపడ్డాడు. పరిమితికి మించి ప్రేక్షకులు థియేటర్‌కు రావడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేయవల్సి వచ్చింది. తొక్కిసలాటలో తల్లీకొడుకు స్పృహ కోల్పోయారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అర్ధరాత్రి పరిస్థితి అదుపు తప్పింది. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా.. కొడుకు పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబంధించి అనేక వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. వీడియోలో ప్రేక్షకులు థియేటర్ ప్రాంగణాన్ని ముంచెత్తడం కనిపిస్తుంది. ఈ ఘటనలో బాలుడు శ్రీతేజ్ స్పృహ తప్పిపడిపోవడం కనిపిస్తుంది. పోలీసు అధికారులు బాలుడిని తీసుకొచ్చి, %జ్వా=% చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బాలుడి ఛాతిపై చేతులతో సీపీఆర్ చేసి, బాలుడి చేతులు, కాళ్ళను రుద్దడం వంటివి చేశారు. అనంతరం బాలుడిని బేగంపేట్ కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్ ప్రసాద్‌కి యాక్సిడెంట్

-తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం

-ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు



**హైదరాబాద్,తరంగాలు**

జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్‌ప్రసాద్‌కి గురువారం యాక్సిడెంట్ అయ్యింది. షూట్ నిమిత్తం కారులో రామ్‌ప్రసాద్ వెళ్తుండగా.. తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న కారు సడన్‌గా బ్రేక్ వేయడంతో.. రామ్‌ప్రసాద్ కూడా కారుని సడన్‌గా ఆపాల్సి వచ్చింది. దాంతో వెనుక నుంచి అతని కారుని మరో వాహనం ఢీకొట్టడంతో.. రామ్‌ప్రసాద్ తన కారుతో ముందున్న కారుని ఢీకొట్టాడు. ఈ నేపథ్యంలో.. రామ్‌ప్రసాద్ కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. అయితే.. అతని కారు బాగా డ్యామేజ్ అయినట్లు తెలుస్తోంది. కారు ప్రమాదం తర్వాత రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా.. సిబ్బంది వచ్చి రామ్‌ప్రసాద్‌కి ప్రథమ చికిత్స అందించారు. ఈ ఘటనకి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరిది తప్పు? అనే కోణంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

11మందికి చోటు... ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు




**రాంచి, తరంగాలు**

జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హాఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

# ఢిల్లీలో కొంత మెరుగు పెరుగుతున్న గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, తరంగాలు**

ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత



సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం

-హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ

-రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు

-రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది

-నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది

-మహాలక్ష్మి పథకంతో నష్టాల నుంచి గట్టెక్కిన ఆర్టీసీ

-ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి వెల్లడి

-రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

**హైదరాబాద్, తరంగాలు**

మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థను నష్టాల నుంచి గట్టెక్కించామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 115 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ, రవాణశాఖ స్టాళ్లను పరిశీలించారు. రవాణాశాఖ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, రవాణాశాఖ, ఆర్టీసీ విజయాలపై



కరపత్రం విడుదల చేశారు. 54 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలిచ్చామని ఒక్కటి తగ్గినట్లు నిరూపించినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో మెట్రో నగరాలన్నీ కాలుష్యకాసారంతో సతమతమవుతున్న వేళ హైదరాబాద్ ఆ ఊబిలో చిక్కుకోవద్దనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది. వాళ్ల హక్కులను, ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆనాడు 6 గ్యారంటీలకు ఆర్టీసీ కార్మికులు తమ బాధ్యతను నెరవేర్చారు. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వం విజయం సాధించింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది. నగరం నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీకి మంచిరోజులు వచ్చాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ, రవాణా సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 115.76 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. దీంతో సుమారు రూ.3 వేల 902 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు.

# మైనారిటీల రక్షణలో విఫలమైన యూనస్ ప్రభుత్వం

**హైదరాబాద్ తరంగాలు**

హిందువులు సహా మైనారిటీల రక్షణలో యూనస్ ప్రభుత్వం విఫలమైందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఆమె బంగ్లాదేశ్ నుండి పారిపోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మొదటిసారి వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. 1975లో తమ తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్‌ను హత్య చేసినట్లే తనను మరియు తన సోదరి షేక్ రెహానాను హత్య చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యూనస్‌ది అధికార వ్యామోహం అని, బంగ్లాదేశ్‌లోని



ప్రార్థనా స్థలాలపై దాడి జరుగుతోందని, ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోవడంలో తాత్కాలిక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

తాను బంగ్లాదేశ్ ప్రధానిగా చివరి రోజు అధికారిక నివాసంలో ఉండగా పెద్దసంఖ్యలో నిరసనకారులు చుట్టుముట్టారు. తాను ఆదేశిస్తే.. భద్రతా సిబ్బంది కాల్పులు జరిపేవారని అన్నారు. అయితే కాల్పులు జరిగితే చాలా మంది మరణించేవారని అన్నారు. ప్రాణనష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే తాను 25 నుండి 30 నిమిషాల్లో ఢాకా నుండి బయలుదేరి భారత్‌కు వచ్చేశానని హసీనా అన్నారు.

# సౌదీలో డ్రగ్స్ కేసులో భారతీయుడికి మరణశిక్ష

**మీరట్, తరంగాలు**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణల కేసులో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక యువకుడికి సౌదీ అరేబియా కోర్టు మరణ శిక్ష విధించింది. యూపీలోని మీరట్ జిల్లాలో ఉన్న ముండాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచౌటి గ్రామానికి చెందిన మహ్మద్ జైద్ (36)కు సౌదీ అరేబియా కోర్టు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలపై మరణశిక్ష విధించింది. డ్రగ్స్ కేసులో 2023 జనవరి 15 నుంచి జైద్ జెడ్డా సెంట్రల్ జైలులో మగ్గుతున్నాడు. సౌదీలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ముండాలి పోలీసులు మంగళవారం రాచౌటి గ్రామంలోని జైద్ కుటుంబ సభ్యులకు ఈ సమాచారం అందించారు. దాంతో, అతని కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు. జైద్ తరఫున అతడి కుటుంబ సభ్యులు వాదించాలనుకుంటే, వారు సౌదీ అరేబియా అంతర్గత మంత్రిత్వ శాఖను, సంబంధిత కోర్టును సంప్రదించవచ్చని ఆ నోటీసులో పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న



జైద్ 2023 జనవరి 15 నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా సెంట్రల్ జైలులో ఉన్నాడని నోటీసులో పేర్కొన్నారు. మక్కాలోని క్రిమినల్ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అక్కడ జైద్ కు మరణశిక్ష విధించారు. జైద్ 2018లో సౌదీ అరేబియా వెళ్లి ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని జైద్ తమ్ముడు మహ్మద్ సాద్ తెలిపారు. సౌదీలో తన సోదరుడు ప్రమాదానికి గురయ్యాడని, ఆ క్రమంలో అతడికి ఆహారం, ఇతర రోజువారీ అవసరాలు తీర్చినందుకు బదులుగా స్థానిక పోలీసు ఒకరు తన సోదరుడిని డ్రైవర్ గా వాడుకుంటున్నాడని మహ్మద్ సాద్ ఆరోపించాడు. భారత్ కు తిరిగి వెళ్తానని తన సోదరుడు పట్టుబట్టడంతో అతడిని తప్పుడు కేసుల్లో ఇరికించారని సాద్ చెప్పారు.

RNI : TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper

# పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతాం..

(మొదటి తరువాయి)

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడించారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో%ూ% తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్%ూ% ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు%ూ% సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. 3

# తప్పులు చేస్తే ఉపేక్షించం

(మొదటి తరువాయి)

బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

# రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!

(మొదటి తరువాయి)

కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ?రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు.

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

(మొదటి తరువాయి)

అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. ప్రోబా-3 శాటిలైట్లతో%ూ%ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

(మొదటి తరువాయి)

ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎఙజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ-శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్ధతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

## భారత్, చైనా మధ్య దౌత్యచర్చలు

(మొదటి తరువాయి)


గల్వాన్? ఘర్షణల నేపథ్యంలో ఇటీవల కుదిరిన బలగాల ఉపసంహరణ ఒడంబడిక అమలుపై రెండు దేశాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. దిల్లీలో జరిగిన చర్చల అనంతరం భారత విదేశాంగ శాఖ ఈ విషయం వెల్లడించింది. 2020లో జరిగిన ఘర్షణలు, ఆ తర్వాత తలెత్తిన పరిణామాలపై భారత్?, చైనా ప్రతినిధులు చర్చించారు. ప్రస్తుతం రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులపై సమీక్షించారు. శాంతియుత వాతావరణం కొనసాగాలే చూడడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తీర్మానించారు. ఈ చర్చలకు కొనసాగింపుగా భారత్?, చైనా ప్రత్యేక ప్రతినిధులు త్వరలోనే భేటీ కావాలని నిర్ణయించినట్లు విదేశాంగ శాఖ గురువారం వెల్లడించింది.

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

(మొదటి తరువాయి)

కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి



(మొదటి తరువాయి)

విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.

# చికెన్ వ్యర్థాలతో చేపల పెంపకం అనారోగ్య సమస్యలు

**-మాఫియాను అరికట్టాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం**



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 5(తరంగాలు):** మిర్యాలగూడ రూరల్ రుద్రారం గ్రామంలో చికెన్ షాపుల నుండి వ్యర్థాలు చాపల చెరువులకు పారవేయడం వల్ల ప్రజలు, జంతువులు అనారోగ్య సమస్యలతో బాధపడే పరిస్థితి నెలకొంది. చికెన్ వ్యర్థాలతో చెరువులో పెరిగిన చాపలు ప్రజల ఆరోగ్యంలో గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధుల వంటి సమస్యలను తలెత్తిస్తున్నాయి. ఈ వ్యర్థాలు బోర్లోకి చేరడం వల్ల ప్రజలు, పశు వులు ప్రమాదకరమైన అనారోగ్యాలకు గురవుతున్నారు.ఈ పరిస్థితిని నివారించడానికి, మిర్యాలగూడ వాసి మూడవత్ జగన్ నాయక్ సబ్ కలెక్టర్ కి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ పత్రంలో చికెన్ షాపుల నుండి పోతున్న వ్యర్థాలను అరికట్టాలని, రుద్రారం ప్రజలకు మరియు జంతువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఏర్పడకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ యూనివర్శిటీలో ఓబీసీలపై వివక్షత



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 5(తరంగాలు):** జే ఎన్ యూ లో ఓబీసీ లకు తీవ్ర అన్యాయం, ప్రశ్నించేందుకు వెళ్లిన తీన్మార్ మల్లన్న మరియు తమ్మడ బోయిన అర్జున్దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఓబీసీ విద్యార్థులకు సీట్ల కేటాయింపులో అలాగే ఓబీసీ అధ్యాపక బృందానికి నియామకాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆ యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది ద్వారా తీన్మార్ మల్లన్న టీమ్ తెలుసుకుంది. కాగా వెంటనే యూనివర్సిటీని సందర్శించాలని అక్కడికి తీన్మార్ మల్లన్న, అతని టీమ్ వెళ్లి సంబంధిత అంశాలపై ఆరాతీయగా భయంకర విషయాలు వెల్లడయ్యాయి. అసలు విషయం ఏంటని తెలుసుకోగా జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ మరియు ఏబీవీపీ లాంటి బిజెపి సంబంధిత విద్యార్థి సంఘాలకు వారికి సీట్ల కేటాయింపులో ముగ్గు చూపుతున్నారని ముఖ్యంగా ఓబీసీ విద్యార్థులకు సీట్ల కేటాయింపులు మరియు అధ్యాపక బృందం నియామకాల్లో కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని వెల్లడైంది కాగా ఈ విషయంపై దేశ రాజధాని ఢిల్లీలో రేపు తీన్మార్ మల్లన్న టీం భారీ ఎత్తున ఆందోళన నిర్వహించటానికి నిర్ణయం తీసుకుందనీ మల్లన్న టీమ్ ముఖ్య సభ్యులు తమ్మడబోయిన అర్జున్ తెలిపారు. కాగా యూనివర్సిటీని సందర్శించిన వారిలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు,వట్టే జనయ్య, సూర్యారావు, నీలం అంజి తదితరులు ఉన్నారు

# అక్రమ అరెస్టులకు అదరం,బెదరం

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి**



**వర్ధన్నపేట ప్రతినిధి ,05డిసెంబర్,(తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ పోరాటాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం పూర్తిగా అప్రజాస్వామికమని బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయలేకనే కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ద్వారా తనకు ప్రాణహాని ఉందని తన ఫోన్ ట్యాప్ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పైనే తిరిగి అక్రమ కేసులు బనాయించడం దురదృష్టకరమన్నారు.కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన మాజీమంత్రి హరీష్ రావు ను సైతం అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణం అన్నారు.బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలను ఎదుర్కొనే ధైర్యం లేకనే సీఎం రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నాడని విమర్శించారు.అక్రమ కేసులకు, నిర్బంధాలకు బీఆర్ఎస్ శ్రేణులు బెదిరిపోరని మొక్కవోని సంకల్పంతో ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఉద్యమ భాస్కరుడికి ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు









**కొత్తగూడెం,05డిసెంబర్(తరంగాలు ):** కొత్తగూడెంలో తెలంగాణ ఉద్యమ భాస్కరుడికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ మలిదశ ఉద్యమం సందర్భంగా కొత్తగూడెం ప్రాంతంలో అగ్రభాగాన నిలిచి పోరాడిన బీఆర్ఎస్ నాయకుడు మోరె భాస్కర్ బుధవారం అకాల మృత్యువుకు లోనయ్యారు.భాస్కర్ అకాల మృతి పట్ల దిగ్భ్రాంతి చెందిన ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు ఢిల్లీ నుంచి హుటాహుటిన కొత్తగూడెం చేరుకుని పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, జేఏసీ ఛైర్మన్ ఉప్పల వెంకట రమణలతో కలిసి ఆయన భౌతికకాయంపై గులాబీ జెండా కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.పుట్టెడు దుఃఖంతో ఉన్న భాస్కర్ సతీమణి పార్వతి,కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యలను ఎంపీ రవిచంద్ర, కాంతారావు, వెంకటేశ్వరరావు, రాజేందర్, వెంకటరమణలు ఓదార్చి, పరామర్శించారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్,ఎమ్మెల్సీ కవితలకు ఫోన్ చేసి భాస్కర్ సతీమణి పార్వతి, కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యలతో మాట్లాడించి, తాము అండగా ఉంటామన్న భరోసానిచ్చారు.భాస్కర్ అంతిమయాత్రలో ఎంపీ వద్దిరాజు పాల్గొని దగ్గర ఉండి అంత్యక్రియలు పూర్తి చేయించారు.బీఆర్ఎస్ శ్రేణులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,ఉద్యమ సహచరుల అశ్రునయనాల మధ్య భాస్కర్ కుమారులు పవన్ కళ్యాణ్,చాణక్యలు తండ్రి అంతిమ సంస్కారాలు జరిపారు.అకాల మృత్యువుకు లోనైన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు,తన సన్నిహితుడు మోరె భాస్కర్ భౌతికకాయాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమంలో భాస్కర్ చురుకైన పాత్ర పోషించారు.గత అసెంబ్లీ,లోకసభ ఎన్నికలు,దీక్షాదివస్ తదితర సందర్భాలలో పార్టీ ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్రతో భాస్కర్ కలిసి పనిచేశారు.వారం కిందట దీక్షా దివస్ వేదికపై తాను సన్మానించిన ఉద్యమ భాస్కరుడు ఆకస్మికంగా అస్తమించాడన్న వార్త తెలిసి ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి చెందారు.పార్లమెంట్ సమావేశాలలో ఏ మాత్రం తీరిక లేకుండా ఉన్న ఎంపీ రవిచంద్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సూచన మేరకు ఢిల్లీ నుంచి హుటాహుటిన గురువారం పొద్దున్నే కొత్తగూడెం చేరుకున్నారు.ఎంపీ రవిచంద్ర మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు,రేగా కాంతారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్,జేఏసీ ఛైర్మన్ ఉప్పల వెంకట రమణలతో కలిసి కొత్తగూడెం నాగయ్య గడ్డలోని భాస్కర్ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయంపై గులాబీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆయన సతీమణి పార్వతి, కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యలను రవిచంద్ర, వెంకటేశ్వరరావు, కాంతారావు, రాజేందర్, వెంకటరమణలు ఓదార్చారు, పరామర్శించారు.ఇప్పుడు తాను కేరళలో ఉన్నానని, త్వరలోనే మీ ఇంటికి వచ్చి అందరిని కలుస్తానని,ఆత్మస్థైర్యంతో ఉండాలని కేటీఆర్ వారితో మాట్లాడుతూ చెప్పారు.మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు రాఘవ,ఆయన సహచరులు అన్వర్ పాషా, బత్తుల వీరయ్యలు భాస్కర్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఉద్యమకారులు తొగరు రాజశేఖర్ రాజుగౌడ్, అనుదీప్,పగడాల నరేందర్, సుబ్బారావు,నవతన్ కుమార్, శ్రీపాద సత్యనారాయణ, మన్సూర్, సింధూతపస్వి,రవి గౌడ్,మంజూర్ తదితరులు తమ ఉద్యమ సహచరుడు భాస్కర్ అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు. అంతిమయాత్ర డప్పుచప్పుళ్లు,టపాకాయాల పేలుళ్లు,"జై తెలంగాణ జైజై తెలంగాణ,"జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","అమర్ హై అమర్ హై మోరె భాస్కర్ అమర్ హై","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు"అనే నినాదాలు,పొనుగోడు స్వయంకృషి డప్పు కళాకారుల పాటల మధ్య కొనసాగింది.బీఆర్ఎస్ శ్రేణులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యమ సహచరుల అశ్రునయనాల మధ్య భాస్కర్ అంతిమయాత్ర నాగయ్య గడ్డ నుంచి పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్,ఆ తర్వాత రామవరం శ్మశాన వాటిక చేరుకుంది.అంతిమయాత్రలో ఎంపీ రవిచంద్ర ఉద్యమ భాస్కరుడి భౌతికకాయం ఉంచిన పాడే మోసి ఆయన కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యల చేత దగ్గరుండి తండ్రి అంతిమ సంస్కారాలు జరిపించారు.

# భవిష్యత్ తరాలకు సుస్థిరమైన నేల అందించాలి

**-మృతిక దినోత్సవం సందర్భంగా ఏవో వెంకన్న**



**కేసముద్రం, డిసెంబర్ 5, (తరంగాలు)** నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన,స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత అని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా కేసముద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో గల రైతు వేదిక యందు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం,నేల జీవ శక్తిని కొనసాగించాలి అన్నారు.విపరీతమైన రసాయన ఎరువులు,పురుగు మందులు,ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోందనీ,తద్వారా,నేల కాలుష్యం,నీరు కాలుష్యం,గాలి కాలుష్యం వాతావరణ కాలుష్యం అవుతుంది అన్నారు.తెలంగాణలో 22 రకాల నేలలు ఉన్నాయనీ వాటిలో నల్ల,ఎర్ర,ఇసుక నేలల్లోనే అనేక రకాలు ఉన్నాయన్నారు.నీటి నిలువ సామర్థ్యం,పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు.మన మండలంలో అక్కడక్కడా చౌడు భూములు ఉన్నాయని వాటిని కూడా,సేంద్రియ సాగుపద్ధతులైన,పశువుల పెంట,వాడకం మరియు జీలుగా జనము,పచ్చి రొట్టె ఎరువులు వర్మీ కంపోస్ట్,చెరువు మట్టిని విరివిగా వాడి సాగులోకి తీసుకురావచ్చని అన్నారు.మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందనీ,దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట ( జీలుగ,జానుము మరియు పిల్లి పెసర) ఎరువులు వాడాలన్నారు.మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు.వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుందనీ మరియు సారవంత మైన కర్బనా పదర్థాలు కొట్టుక పోకుండా ఉంతుందన్నారు.నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చునీ దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు.ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందనీ 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు.నేలపై మంచి మార్పు అయినా,చెడ్డ మార్పు అయినా చాలా నెమ్మదిగా వస్తుందన్నారు.భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన రైతు సోదరుల మీద,మన అందిరి మీదే ఉందనీ ఈ సందర్భంగా వారు తెలిపారు.

# హోంగార్డ్ ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ**



**వర్ధన్నపేట ప్రతినిధి ,05డిసెంబర్, (తరంగాలు):**
హోంగార్డ్ ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హోంగార్డుల సమస్యలను గాలికి వదిలేసి,వారితో వెట్టి చాకిరీ చేపించుకుని వారి కనీసం అవసరాలు కూడా పట్టించుకోలేదని మండిపడ్డారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని పట్టించుకోవడం లేదని, పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,వారికీ ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలని,పోలీసులతో సమానంగా వారికీ మరణించిన అనంతరం కుటుంబానికి భద్రత కల్పించాలని, రిటైర్మెంట్,సెలువుల విషయంలో చాలీచాలని వేతనాలతో కుటుంబం గడవలేని స్థితిలో హోంగార్డుల కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే బీజేపీ ప్రభుత్వం లో వీరి సమస్యలను మొదటి ప్రాధాన్యతగా వీరికి న్యాయం చేస్తుందని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలని,ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంగార్డుల విషయంలో స్పందించడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.

# డిసెంబర్ 7న ఆటో మోటార్ క్యాబ్ బంద్ ను జయప్రదం చేయండి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
టి యు సి ఐ అనుబంధ తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో , మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న 2024న రాష్ట్ర బందు జయప్రదం చేయాలని గురువారం నగరంలోని టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ ప్రగశీల మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె లాల్ మియా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయని రీత్యా ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన ఆటో క్యాబ్ వ్యాన్ తదితర వాహనాల బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ బందును ఖమ్మం లో ఉన్న ఆటో,వ్యాన్,టాక్సీ, వాహనాలన్నీ బందులో పాల్గొనాలని, జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలునిర్వహించాల నిపిలుపునిచ్చారు. గత ప్రభుత్వం మోటార్ కార్మికుల సమస్యలను విస్మరించిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు.మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 12 వేల రూపాయలు మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న వారికి నెలకు 6000 రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఓలా,ఉబర్,రాపిడో నిషేధించి ప్రభుత్వమే ఉచిత "యాప్"ద్వారా లాభా పేక్ష లేకుండా నిర్వహించాలని,ఆర్టిఏ ఆఫీసుల్లో యూనియన్ పేర్లతో చలామణి అవుతున్న బ్రోకర్ల వ్యవస్థ రద్దు చేయాలని, 5 లక్షల ప్రమాద బీమా ను వెంటనే రెన్యువల్ చేసి 10 లక్షల పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రగశీల మోటార్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎడ్లపల్లి ఉపేందర్ టి యు సి ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ నాయకులు కంకణాల శ్రీనివాస్ మలకలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# బుగ్గపాడు లో మెగా ఫుడ్ పార్క్ ప్రారంభం





**-ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామం లో మెగా ఫుడ్ పార్క్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఫుడ్ పార్క్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ భారీ బహిరంగ సభ లో వేలాది మంది సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,ప్రజలు మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవంలో పాల్గొన్నారు.ఫుడ్ పార్క్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు తెలియజేసారు.సత్తుపల్లి నియోజకవర్గం లో ఏడాది పాలన లో పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్, టి జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, హస్తకల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,శ్రీ జాయెష్ రాయన్ స్పెషల్ సెక్రటరీ కామర్స్,శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి పీజీఐఐసీ ఎండి,ట్రయని కలెక్టర్,శ్రీ పవన్ కుమార్ పీజీఐఐసీ ఈడి,డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్ ఖమ్మం,డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఖమ్మం,అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ఖమ్మం,జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ ఖమ్మం,డైరెక్టర్ ఫుడ్ ప్రాసెసింగ్ ఆఫీసర్,చీఫ్ ఇంజనీర్ పీజీ ఐ సి 5 మండలాల కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు,సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,వైస్ ఏఎంసి చైర్మన్ లు,యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్ సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

# చెన్నూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలిగా నిక్కత్ అఫ్రీన్



**చెన్నూర్, డిసెంబర్ 05. (తరంగాలు)**
ఇటీవలే జరిగిన కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికల్లో చెన్నూరు పట్టణానికి చెందిన నిక్కత్ అఫ్రీన్ ఎన్నికవగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నూకల రమేష్ ఆమెని అభినందించారు. పార్టీ కోసం, తనపై నమ్మకంతో ఓటు వేసిన యువత కోసం నిష్పక్షపాతంగా పని చేయాలని వారు సూచించగా, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలిగా తనను ఎన్నుకోవడం ఆనందనీయమని, పార్టీ కోసం, నియోజకవర్గ యువత బాగు కోసం తనవంతు కృషి చేస్తానని నిక్కత్ అఫ్రీన్ అన్నారు.

# చెన్నూరులో ఎస్సీ కళాశాల వసతి గృహాలు ఏర్పాటు చేయాలి

**- దాగం శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు**




**చెన్నూర్, డిసెంబర్ 05. (తరంగాలు)**
చెన్నూరు పట్టణ కేంద్రంలో ఎస్సీ బాలురు, బాలికల కళాశాల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటపల్లి, వేమనపల్లి, భీమారం, జైపూర్ మండలాల నుండి చెన్నూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు 9వందల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వసతిగృహం లేనందున, కొన్ని గ్రామాల నుండి పట్టణ కేంద్రానికి రావడానికి సరైన సమయానికి రవాణా సౌకర్యం కూడా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చెన్నూరులో వసతి గృహాలు ఉన్నట్లయితే ఇక్కడే ఉండి చదువుకోవడానికి అవకాశం ఉంటుంది కానీ కళాశాల వసతి గృహాలు లేనందున విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, చెన్నూరులో బీసీ బాలుర కళాశాల వసతి గృహం ఉన్నప్పటికీ అది ప్రైవేటు భవనంలో నడుస్తుండగా అందులో కూడా ఎక్కువ మందిని తీసుకోవడం లేదని, ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ నియోజకవర్గ కేంద్రంలో ఎస్సీలకు సంబంధించిన వసతి గృహాలు లేకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి వసతి గృహలను ఏర్పాటు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ తరపున డిమాండ్ చేస్తున్నట్లు శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మణ్, రవీందర్, గణేష్, విజయ్ కుమార్ మరియు రవీందర్, అంజన్న పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ కుఅభినందనలు తెలిపిన

**మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య**




**వర్ధన్నపేట ప్రతినిధి ,05డిసెంబర్,(తరంగాలు):**
యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కేఆర్ దిలీప్ రాజ్ ను వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అభినందించారు. నూతనంగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా దిలీప్ రాజ్ ను ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి,శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి రవీందర్,మహిళా కాంగ్రెస్ మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల నాయకులు రషీద్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఛార్జ్ షీట్

**హాజరైన మాజీ ఎమ్మెల్యేలు అరూరి,కొండేటి**




**వర్ధన్నపేట ప్రతినిధి ,05డిసెంబర్,(తరంగాలు):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండ చౌరస్తా వద్ద తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ నిర్వహించిన సభలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్,కొండేటి శ్రీధర్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ యాత్ర ప్రముఖ్ బన్న ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్,46 వ డివిజన్ కార్పొరేటర్ మునిగల సరోజన,జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు నాంపెల్లి శ్రీనివాస్, వెంకట్,మహేందర్,బొల్లికొండ వినోద్,తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల మహేష్ కు ఆర్థిక సహాయం అందించిన రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు



**నర్సింహులపేట డిసెంబర్ 05, తరంగాలు**

నర్సింహుల పేట మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ఉప్పుల మహేష్ అనారోగ్య తో బాధపడుతుంటే .వారి కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు 5,000/వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు ఆర్థిక సాయం అందించి వారిని ఫార్మర్స్ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ యూత్ అధ్యక్షులు కుదుర్ల అర్జున్, ఉపాధ్యక్షులు ఎండి నజీర్, నాగరాజు, దుండి. యాకన్నా, సుఫియాన్,జోగి రాము రంజాన్ గ్రామ ప్రజలు అశోక్, రంగయ్య పాల్గొన్నారు

# పపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన



**శఆలేరు ఆర్సీ, డిసెంబరు 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రోజు (తేదీ:05.12.2024) ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులకు ఆరోగ్యకరమైన నేల యొక్క ప్రాముఖ్యత మరియు మట్టి పరీక్షల మీద అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు క్లస్టర్ ఏఈఓ సిహెచ్ మనీషా మరియు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 05(తరంగాలు) :** ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో కస్తూరి సహదేవుకి 25000/-రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాషబోయిన పాపయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ, నాయకులు బెజ్జంకి భిక్షం ,లింగం, సోమయ్య,సిపిఐ నాయకులు ఉప్పల ముత్యాలు, మరుపాక వెంకటేష్, సాగర్ రెడ్డి, రాములు, జన్నయ్య, నరసింహ, వెంకటయ్య, సర్వయ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్ కు బిఆర్టియు సంపూర్ణ మద్దతు.

**-వర్గీకరణ అడ్డుకోవాలని ఎవరు చూసిన వాళ్ళ భరతం పడుతాం**

**-యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఆర్పీఎస్**



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం, వలిగొండ మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ ఎంఎస్పీ ముఖ్యనాయకుల సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ వివేక్ కేవలం మంత్రి పదవి కోసం మాలలను రెచ్చకొడుతు, సుప్రీం కోర్ట్ ధర్మాసనం ఇచ్చిన వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ మాదిగలను, మంద కృష్ణ మాదిగని విమర్శిస్తూ మాదిగల మీద విషం చిమ్ముతున్న వివేక్ మాల సమాజానికి సూటిగా సమాధానం చెప్పు.మాదిగల మీద మాల సమాజానికి ద్వేషం వచ్చేలాగా రెచ్చగొడుతూ వర్గీకరణకు మద్దతుగా ఉంటున్న వ్యక్తులను విమర్శిస్తూ మంద కృష్ణ మాదిగపై అనుచిత వాక్యాలు చేస్తున్న మనువాదుల సమూహానికి మేము ఒకటే హెచ్చరిస్తున్నాం మాదిగలు అనేక ఇబ్బందులు ఎదుర్కొని వర్గీకరణ అమలవుతే ఆర్థిక సామాజిక రంగాలలో ఎదుగుతారని గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తే ఆ పోరాట ఫలితం సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే ఆ తీర్పును తప్పుపడుతూ మాదిగలపై తీవ్రమైన విషం చిమ్ముతున్న వివేక్ ముక్కుసూటిగా సమాధానం చెప్పాలి. గత 30 సంవత్సరాలుగా మాదిగలు ఉద్యమం చేస్తుంటే నువ్వు ఎక్కడ పడు ర్నానాలు ఇస్తే నువ్వు ఎక్కడ దాక్కున్నావు,వర్గీకరణ న్యాయమైందని అన్ని పార్టీలు ఆ పార్టీల నాయకులు అండగా నిలబడితే నువ్వు ఎక్కడికి వెళ్లావు,ప్రస్తుతం నువ్వున్న పార్టీ కూడా మీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గేనే చేవెళ్ల డిక్లరేషన్ సభలో వర్గీకరణకు పూర్తి మద్దతు ఇచ్చి దానిలో మొదటి అంశంగా వర్గీకరణ న్యాయమైందని చెప్పారు కదా! అప్పుడు నువ్వు ఎక్కడికి వెళ్లావు. ఇప్పటికైనా మాదిగల మీద విషయం చిమ్ముతూ మంద కృష్ణ మాదిగపై అనుచిత వాక్యాలు చేస్తే మాదిగలందరూ కాంగ్రెస్ పార్టీకీ వర్గీకరణకు అండగుంది కాబట్టే నీకు ఓటు వేసి గెలిపిస్తే నువ్వు తీరా ఇప్పుడు ప్లేట్ ఫిరాయించడం సభబేనా

కాంగ్రెస్ పార్టీకి మాదిగలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వర్గీకరణకు కట్టుబడి ఉన్న తక్షణమే గడ్డం వివేకను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. లేకపోతే కాంగ్రెస్ పార్టీలో ఉండబడే మాదిగలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తిరుగుబాటు జెండా ఎగరేస్తారని గుర్తు చేస్తున్నాం.ఇకముందు మాదిగలను విమర్శిస్తూ మందకృష్ణ మాదిగ పైన లేనిపోని అబండాలు వేస్తే ఉరుకొం. అంబేద్కర్ ఇచ్చిన ఉమ్మడి రిజర్వేషన్స్ పంచుకుందాం అంటే వద్దు అనే నువ్వు, మీ తండ్రి కాక ఇచ్చిన ఆస్థిని మీ అన్న వినోద్, నువ్వు పంచ ద ఏ మాత్రం ప్రేమ, అభిమానం ఉన్న, మాలల కోసం ఉద్యమం చేయాలని డిమాండు చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఏంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ,ఏంఎస్పీ ద మాదిగ, సెల్గంజి బిక్షపతి,ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి కుశంగాల కుమార్ మాదిగ,ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల చంద్రస్వామి మాదిగ,ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కోళ్ల జహంగీర్ మాదిగ,బూడిద భాస్కర్ మాదిగ, ఈర్లపల్లి మల్లేశం,పోలేపాక లింగస్వామి మాదిగ, మల్లేశం మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆటోల బంద్ కు పిలుపు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 5,(తరంగాలు)** గురువారం రోజు హన్మకొండ ఏకశిలా పార్కు నందు ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం రూ,,1000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని ప్రకటించడం జరిగింది.అదేవిధంగా మహిళల కోసం మహాలక్ష్మి పథకం ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రకటించడం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు ఆ పథకం వల్ల 60 మంది ఆటో డ్రైవర్లు మరణించారని ఈ మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలుగా చెప్పారు మరణించిన ప్రతి డ్రైవర్ కుటుంబనికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి కానీ మహాలక్ష్మి పథకానికి ఆటో డ్రైవర్లు వ్యతిరేకం కాదని దీని ప్రభుత్వం సవరించాలని అదేవిధంగా సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటివరకు ఆటో డ్రైవర్లను పట్టించుకోవడం లేదు కావున ఈనెల 7 తారీఖు రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ పులుపునివ్వడం జరుగుతుందని అదేవిధంగా సంవత్సరం నుండి రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి గుర్తుకు రాని ఆటో డ్రైవర్ల సమస్యలు ఇప్పుడు చర్చకు



రండి అని పిలవడం చాలా విడ్డురంగా ఉందని ఎద్దేవ చేశారు.రాష్ట్రంలోని ప్రతి ఆటో డ్రైవర్ బంద్ లో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని ఓలా,ఉబర్,రాపిడో బైక్ టాక్సీ లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌని రాజు, గోపనబోయిన రాజు,బరిగల కృష్ణ మూర్తి,అమంచ ప్రశాంత్,మస్కే కరుణాకర్, సిరికొండ సదానంద,షేక్ ఖాజపాషా,నర్మేట రాజు, బండారి శ్రీకాంత్,పెసరు శివశంకర్,యండి జహంగీర్, సాంబరాజు కృష్ణ,గాదేపాక కిరణ్,పత్తి నర్సయ్య,యండి ఆసిఫ్,వస్కుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 12న చలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

**-జీఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్**




**నర్సంపేట ఆర్సీ, 05డిసెంబర్(తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12న చలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర సహకార కార్యదర్శి బొల్లం అశోక్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు.గురువారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోనీ ప్రజా సంఘాల భవనంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నగరబోయిన సారంగం అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు.ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు.రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని అసాహనం వ్యక్తిత్వం చేశారు. ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న నిర్వహించే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు మైల రాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, కంచ ఐలయ్య, రాజులపాటి సూరయ్య, జక్క వెంకన్న, కుండే రాజ్ కుమార్, తోట రామ్మూర్తి, గట్ల నరసింహారావు, కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పత్రి భాను ప్రసాద్ గెలుపు



-రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన మార్కెట్ చైర్మన్ వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను ప్రసాద్



**వర్ధన్నపేట,05డిసెంబర్,(తరంగాలు):** ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి.ఈ ఎన్నికల్లో వర్ధన్నపేట మండల అధ్యక్షుడిగా మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పత్రి భాను ప్రసాద్ బరిలో నిలిచి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గురువారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో కలిసి పత్రి భాను ప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ల సహకారంతో యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తూ పార్టీ పటిష్టానికి బాధ్యతగా పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి యాదగిరి, మహిళా నాయకురాల్లు తీగల సునీతా, పాక సుజాత, యువజన కాంగ్రెస్ నాయకులు ముంజ కృష్ణ, విలాసారపు వెంకట్, గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన ఏర్పాట్లు పరిశీలన..





**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 5(తరంగాలు):** ఈ నెల 7వ తేది శనివారం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తయిన సందర్భంగా నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నార్కట్ పల్లి నందు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు నీటిని అందించే లక్ష్యంగా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును గత 10 ఏళ్లుగా నిలిచిపోవడంతో మరలా అన్నదాతలకు అండగా ఉండేందుకు శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నారు. అలాగే నల్గొండ పట్టణంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు నూతనంగా నిర్మించినున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గంలో రాష్ట్రంలో విద్యుత్ కొరతను అధిగమించేందుకు , నాణ్యమైన విద్యుత్ అందించేందుకు యాదాద్రి పవర్ స్టేషన్ నందు యూనిట్(2) నీ ప్రారంభించనున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యి లిప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నల్గొండ పట్టణంలోని మెడికల్ కాలేజి సమీపంలోని నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ మహా సభలో పాల్గొంటారు.జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన ఆర్ బిశాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులుకోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ ఆర్ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా పొన్నం శ్రీకాంత్



**నర్సింహులపేట, డిసెంబర్ 05, తరంగాలు** ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అధికారికంగా నర్సింహులపేట మండల అధ్యక్షుడిగా పోన్నం శ్రీకాంత్ విజయం సాధించాడు. బుధవారం వెలువడిన ఫలితాలలో నర్సింహుల పేట మండలంలోని కష్టపడిన కార్యకర్తలకు వివిధ పదవులు దక్కాయి. శ్రీకాంత్ గత 15 సంవత్సరాలుగా పార్టీ నిర్మాణంలో కృషి చేస్తూ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గెలుపులో భాగస్వామ్యం అయ్యారు. యువత ఆలోచించి నిర్ణయం తీసుకున్నందుకు అందరికీ శ్రీకాంత్ గురువారం ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాంత్ తో పాటుగా ఉపాధ్యక్షులుగా కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన ఓరు ఓరుగంటి శ్రీకాంత్ బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ముఖేష్ ప్రధాన కార్యదర్శిగా పడమటి గూడెం గ్రామానికి చెందిన కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఉపేందర్ గౌడ్ సహాయ కార్యదర్శిగా నిమ్మల శ్రీను ఎన్నికల్లో అధికారికంగా గెలిచారు. మండలంలోని ఒక నామినేటెడ్ పోస్టులు త్వరలోనే భర్తీ చేస్తామని శ్రీకాంత్ అన్నారు. ఎన్నిక కోసం కష్టపడిన యూత్ కాంగ్రెస్ నేతలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# మహా పడి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యదగిరిగౌడ్ బోడుప్పల్ లోని స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం లో పాల్గొన్నారు.ఆ తర్వాత అయ్యప్ప స్వామి 18మెట్లపై జ్యోతిలను వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,అయ్యప్ప స్వాములు,భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంలా సంజీవరెడ్డి




**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకలి విగ్నేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈకార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) పిఎసీఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెన్నే సిద్ధులు,గంగరాజు అశోక్,యూత్ కాంగ్రెస్ నాయకులు భైరపాక నర్సింగ్, ఏకు సంతోష్ రెడ్డి, సందేపల్లి శ్రీకాంత్, భైరపాక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**నర్సింహులపేట డిసెంబర్ 5 తరంగాలు** నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాలలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవిన్యూ,పోలీస్ సిబ్బంది సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిం చారు. ఇసుక అక్రమ రవాణా చేసినా, ట్రెంచ్ లను ధ్వంసం చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని తహసీల్దార్ నాగరాజు హెచ్చరించారు.

# ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఐలయ్య తల్లి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి నివాళు లు అర్పించినారు. అనంతరం తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఓంకార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

# పతాంజలి యోగా సభ్యుల వినూత్న నిరసన..

## క్యాంప్ ఆఫీస్ ఆవరణలో యోగా



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 5(తరంగాలు):** మిర్యాలగూడలో పతాంజలి యోగా సభ్యులు తమ సమస్యలను పట్టించుకోకపోవడంపై వినూత్న నిరసన చేపట్టారు.8 నెలలుగా అనేక సార్లు ప్రయత్నించినా, మిర్యాలగూడ ఎమ్మెల్యే నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో వారు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో యోగా చేసారు. సభ్యులు కోరేది ఒకే ఒక్కటి రోజువారీ యోగా చేయడానికి బీసీ భవన్ లేదా కేసీఆర్ కళాభారతిలో కొంత సమయం పాటు స్థలం ఇవ్వాలని. అంతేకాదు, వారు కొన్నిసార్లు మిర్యాలగూడ యోగా క్లబ్ సభ్యులను కూడా వెంటబెట్టుకొని ఎమ్మెల్యేను కలిసే ప్రయత్నం చేశారు.ఆరోగ్యమే మహా భాగ్యం అన్న సంకల్పంతో, మతాలు, కులాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆరోగ్యవంతులను చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.యోగా సభ్యుల ఆవేదన:మేము 8 నెలలుగా సమస్య పరిష్కారం కోసం క్యాంప్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నాం. చివరికి క్యాంప్ ఆఫీస్ ఆవరణలోనే యోగా చేసి తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చాము, అని సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల దృష్టిని ఆకర్షించడమే కాకుండా, తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

# దిలీప్ రాజ్ ను కలిసిన వర్దన్నపేట కాంగ్రెస్ నాయకులు







-అభినందనలు తెలిపి సన్మానం చేసిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్

**వర్దన్నపేట ప్రతినిధి ,05డిసెంబర్, (తరంగాలు):** నూతనంగా వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కేఆర్ దిలీప్ రాజ్ ను వర్దన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసారు. బుధవారం వెలువడిన యువజన కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల ఫలితాలలో ఘన విజయం సాధించిన సందర్భంగా గురు వారం హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వర్దన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు దిలీప్ రాజ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి రవిందర్,నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రన్న కాలనీలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

-అనుమతులకు మించి అదనపు అంతస్థుల నిర్మాణాలు

-పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట ఇంద్రన్న కాలనిలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా సాగుతున్నాయి.. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అక్రమ కట్టడాలను అడ్డుకోవాల్సిన అధికారులు ముడుపులకు అలవాటు పడి అక్రమ కట్టదాలకు ఆజ్యం పోస్తున్నారని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి.. మున్సిపల్ నిబంధనలకు విరుద్దంగా అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.బరితెగిస్తున్న నిర్మాణదారులు...నిజాంపేట్ లో పలువురు అక్రమ నిర్మాణదారులు బరితెగిస్తున్నారు. తమకు రాజకీయ నేతల అందదండలు ఉంటే చాలు ఎన్ని ఫ్లోర్లు అయినా వేసుకోవచ్చనే రీతిలో ఫీలవుతున్నారు.. ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా, అనుమతులకు మించి భారీ అక్రమ కట్టడాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి వెంటనే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని స్థానికలు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**చెన్నారావుపేట, 05డిసెంబర్ (తరంగాలు):** ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన చామంతి-విజేందర్ గౌడ్ వివాహ వేడుకలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లోకసాని రజనీకాంత్ రెడ్డి,గొపగాని హరీష్,దేశగాని సతీష్, ఉడుగుల అన్వేష్,ప్రశాంత్, కుమార్ తో పాటు మిత్ర బృందం, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాలపై దేశ రాజధాని ఢిల్లీలో గళమెత్తిన బీసీ నేత లింగంగౌడ్..

-ఓబీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి






**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 5(తరంగాలు):** రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేయాలని,జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలు దేరి వెళ్ళడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాల వారికి (ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నవారికి) ఉద్యోగాలు వచ్చాయని అగ్రకులాల జనాభా ఆరు శాతం ఉంటే వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని,కానీ దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభా 50% పైగా ఉంటుందని రిజర్వేషన్ల శాతం మాత్రం 27 శాతం మాత్రమే కనుక ఓబీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాజుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ విక్రం బాలగోని బాలరాజు, ఐలి వెంకన్న కుల్కచర్ల శ్రీనివాస్,కుందారం గణేశ చారి ఈడిగ శ్రీనివాస్ నరసింహ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన

-రాష్ట్ర అటవీ, దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.

-రూ.1.35 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన మంత్రి



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 05 (తరంగాలు)** ఎంజీఎం లో ఓపి రోగుల కోసం కంప్యూటర్ కౌంటర్లు,ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు రాష్ట్ర అటవీ దేవదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ప్రభుత్వమహాత్మా గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను, జిడబ్ల్యూఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ. 1.35 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, ఎంజీఎం లో ఓపి రోగుల కోసం ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి ప్రారంభించారు.స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మేయర్ కలెక్టర్ల కమిషనర్,డి ఎఫ్ ఓ లతో కలిసి మంత్రి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ, వ్యాపార,విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లకు క్యాంటీన్లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు.మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథక కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చెన్నారావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగు తల్లి టి ఎల్ ఎఫ్ లకు మంత్రి కొండ సురేఖ,మేయర్,కలెక్టర్,కమిషనర్ లతో కలసి ట్రోఫీ బహుకరించి వారిని సన్మానించారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 42వ డివిజన్లో స్మార్ట్ సిటీ పథకం క్రింద 28 లక్షల 78 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్ ను, 27 వ డివిజన్ లో 46 లక్షల 48 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వెంకట్రామ జంక్షన్ ను ప్రారంభించారు. అదేవిధంగా బల్దియా సాధారణ నిధులతో 19 వ డివిజన్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో వివేకనంద కాలనీలో నిర్మించే సీసీ రోడ్లు, మురుగు కాలువలను, 18 వ డివిజన్ లో ప్రతాప్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లు మురుగు కాలువలు,అబ్బనీ కుంట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...**

ఉత్తర తెలంగాణకు గుండెకాయలా ఉన్న ఎంజెఎం ఆసుపత్రికుఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఆదిలాబాద్,ఖమ్మం జిల్లాల నుండి వివిధ ఆరోగ్య సమస్యల చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని అన్నారు.ఇటీవల రాష్ట్ర ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంజీఎం ను సందర్శించి రోగులకు మెరుగైన సేవలు అందించుటకు మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారని తెలిపారు.ఎంజీఎం లో ఓపి రోగుల సౌకర్యార్థం నవీకరించిన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను ప్రారంభించుకోవడం వల్ల రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. ఓపి కౌంటర్ వద్దే రోగి కు సంబంధించిన చికిత్స కొరకు ఏ డాక్టర్ వద్దకు,ఏ గదికి వెళ్లాలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా తెలియజేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఓపి విభాగంలో సుమారు 3000 మంది వైద్య సేవలు పొందుతారని, రోగుల సౌకర్యార్థం నాలుగు కౌంటర్ల నుండి 10 కు పెంచామన్నారు. రోగులు గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు.రిపీట్ ఓపి కోసం ఓ పి షెడ్ లో ప్రత్యేక గదిని అందుబాటులోకి తేవడంతో పాటు రోగుల సహాయకులు సేద తీర్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాలను దశలవారీగా మరింత అభివృద్ధి చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా డయాలసిస్,హృద్యోగ, పీడియాట్రిక్ విభాగాలను ప్రభుత్వ, సి ఎస్ ఆర్,తదితర నిధుల ద్వారా మరింత బలోపేతం చేసి ఎలాంటి పేషెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత,చింతాకుల అనిల్ కుమార్,వస్కుల బాబు,ఓని స్వర్ణలత భాస్కర్,అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్,ఎంజీఎం పర్యవేక్షకులు శశి కుమార్,ఆర్ ఎంఓలు మురళి శ్రీనివాస్,డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా,మండల అధ్యక్షుల నియామకం

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 05 (తరంగాలు)** సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు గా గద్దర్ నాయక్ మండల అధ్యక్షులు గా బాధవత్ ప్రదీప్ నాయక్ ను నియమించినట్లు సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ పేర్కొన్నారు హైదరాబాద్ లో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో వీరి పేర్లను ఖరారు చేయడం జరిగింది.జాతీయ అధ్యక్షులు సంజీవ్ నాయక్ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా అధ్యక్షులు భూక్య సిద్దు నాయక్ వారికి నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా సిద్దునాయక్ మాట్లాడుతూ గిరిజన తండాల్లో ఉన్నా వారి పరిస్థితితులపై గిరిజన సమస్యల మీద నిరంతర పోరాటాలు చేస్తూ జాతీ శ్రేయస్సుకై శ్రమిస్తునందున ఉపాధ్యక్ష,మండల అధ్యక్ష పదివికి ఎంపిక చేశామని తెలిపారు గద్దర్ నాయక్,ప్రదీప్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్ కి సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి నాయక్ కి సంఘ నాయకులకు మిత్రులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది



# ప్రకృతితో చెలగాటం మానవాళికి ప్రమాదం

**-సహజ వనరులను కొల్లగొట్టడం ప్రకృతి వైపరీత్యాలు కారణం.**

**-తెలంగాణలో వచ్చిన భూకంపం ప్రభుత్వానికి ప్రజలకి ఒక వార్నింగ్.**

**-పంచభూతాలతో చెలగాటం మానవాళికి అత్యంత ప్రమాదకరం.**

**-ప్రకృతిని కాపాడండి భవిష్యత్తు తరాలకి,మానవాళి ఉనికికి దోహదపడుతుంది.**



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 05 (తరంగాలు)**

డిసెంబర్ 4 2024 తెలంగాణ రాష్ట్రంలో భూకంపం అనే ప్రకంపన ప్రజల గుండెల్లో భయాన్ని సృష్టించింది.గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి ప్రేమికులు హెచ్చరిస్తూనే ఉన్నారు సహజ వనరులను దోపిడీ చేయడం కావాల్సిన దానికంటే ఎక్కువగా వనరులను దోచుకోవడం ముందు తరాల కు అందాల్సిన వనరులను ఇప్పుడే స్వాహా చేయడం,ప్రకృతిని ఒక విధంగా విధ్వంసం చేయడం మానవాళికి ప్రమాదకరమని హెచ్చరిస్తూనే ఉన్నారు అయినా ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులు క్యాపిటల్ వనరులను దోచుకుంటూ అడవులను నదులను కొండలను గుట్టలను లేకుండా చేస్తున్నారు దానివల్ల పంచభూతాల ఆగ్రహానికి మనుషులు గురి కావాల్సి వస్తుంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం మానవాళి పుట్టుక జరిగిందని ఆనాడు మానవులు ప్రకృతిని ఆరాధిస్తూ స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతూ ప్రకృతి అందిస్తున్న ఫలాలను ఆహారంగా తీసుకుంటూ కొండలను గుట్టలను చెట్టు చేమలను నదులను దైవంగా ఆరాధిస్తూ జీవనం గడిపేవారు మనిషి యొక్క మేధస్సు ఆలోచించడం ప్రారంభమైన తర్వాత ఆటవిక జీవితం నుండి నేటి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ రోబోలు పుట్టుక వరకు ఎన్నో విధులు జరుగుతూ వస్తున్నాయి.అందులో భాగంగా ప్రపంచ యుద్ధాలే కానీ ఖనిజాల దోపిడి కోసం ఒక దేశం ఇంకో దేశం పై చేసిన దాడులు గాని,దేశ సంపదను పెంచుకోవడానికి ఆయా దేశాలు సహజ వనరులను ఉపయోగించాల్సిన దానికన్నా ఎక్కువగా దోపిడీ చేస్తూ అక్రమంగా సహజ వరులను నాశనం చేస్తున్నటువంటి తీరు అతి భయంకరంగా ఉంది,ఈ విధ్వంశాల పుణ్యంగా సునామీ,భూకంపాలు ఇతర ప్రకృతి వైపరీత్యాలకు కారణాలవుతున్నాయి,దీనికి తోడుగా ప్లాస్టిక్ అనే భూతం మానవాళి జీవితానికే ఒక ప్రశ్నార్థకంగా మారింది సముద్రాల నిండా భూమి యొక్క పొరలోపట ప్లాస్టిక్ చేరి భూమి సామర్థ్యాన్ని తగ్గిస్తూ నదులలో భూకంపాలు వస్తూ అగ్నిపర్వతాల బద్దలవ్వడం ఎన్నో ధ్వంసాలకు మనిషి యొక్క ఆలోచనలే కారణము అవుతున్నాయి,పెరుగుతున్న జనాభా ప్రకారం అడవులను తమ నివాస కేంద్రాలుగా చేసుకుంటూ రోజురోజుకు అడవులు కనుమరుగు అయ్యే స్థాయికి చేరుకున్నం,హరిత విప్లవం కోసం ఎంతోమంది మేధావులు ప్రపంచ దేశాలు మాట్లాడుతున్న లక్షల కోట్ల రూపాయలు పునర్ నిర్మాణం కోసం రక్షిస్తున్న ప్రయోజనం శూన్యంగా మారుతుంది దీనికి తోడు కాలాలు సరిగ్గా కాకపోవడం చలికాలంలో తీవ్రమైన ఎండలు ఎండాకాలంలో వర్షాకాలం వర్షాకాలంలో సరైన వర్షపాతం లేకపోవడం ఇలా ఎన్నో రకాల ఇబ్బందులు మానవాళి పడుతుంది వీటన్నిటికీ కారణం సహజ వనరులపై మనం చేస్తున్నటువంటి దాడి కాబట్టి ఇప్పటికైనా ఆలోచించి చెట్లను పెంచడం ప్రకృతిని కాపాడుకోవడం ప్లాస్టిక్ ని తగ్గించడం జంతువులను కాపాడుకోవడం ఇలాంటి ఎన్నో చర్యలు చేపట్టి మానవాళినీ ప్రమాదం నుండి బయటకు తీసుకువచ్చే చర్యలు కఠినంగా చేయాలని ప్రపంచ దేశాలు ఈ సమస్యపై తీవ్రమైన దృష్టి సాధించి. ప్రకృతి, సహజ వనరులను అడవులను నదులను కొండలను గుట్టలను కాపాడుకుంటూ మానవాళి ఉనికికి ప్రమాదం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్కరిని ఈ మహత్కర కార్యానికి శ్రీకారం చుట్టాలని, ప్రతి ఒక్కరిపై ఈ బాధ్యత ఉందని తెలుసుకోవాలని ప్రభుత్వాలు కూడా ఆర్థిక లాభాలను పక్కనపెట్టి మనిషి మనుగడకు ప్రశ్నార్థకం కాకుండా సహజ ప్రకృతి వనరులను కాపాడుకునే చర్యలు చేపట్టాలని కోరుకుంటూ ధన్యవాదాలు.తాడిశెట్టి క్రాంతి కుమార్తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్, హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్, జలసాధన సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెంట్ కాండిడేట్

# ఇందిరమ్మ రాజ్య స్థాపనలో మహిళలే కీలకం...

**-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**

**-మహిళా అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుంది.**

**-ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిలల్లో నూతన ఒరవడికి శ్రీకారం..**




**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 05 (తరంగాలు)**

ప్రజా ప్రభుత్వ విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య,ప్రజా విజయోత్సవాల నియోజకవర్గ పరిశీలకులు ఆరెపల్లి మోహన్,రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో బాలికలకు మహిళలు, ట్రాన్స్ జెండర్ లకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని,హామీ మేరకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని జిల్లాలోని పల్లె వెలుగులు,ఎక్స్ప్రెస్,నగర ఆర్డినరీ సర్వీసు,మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీస్ లను మహిళలకు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు, ప్రతిరోజు వరంగల్ జిల్లాలో కార్పొరేషన్ ద్వారా 924 బస్సులకు గాను 774 బస్సులు మహాలక్ష్మి పథకం కింద నడపబడుతున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఉచిత బస్సు ద్వారా ప్రయాణిస్తున్న మహిళలందరికీ వాస్తవ దూరంగా చార్జీలను టీజీఎస్ఆర్టీసీకి ప్రభుత్వమే నిధులు అందిస్తుందన్నారు. డిసెంబర్ 4 2023 నుంచి 2024 వరకు విజయవంతంగా తొలి ఏడాది పూర్తి చేసుకున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా వరంగల్ రీజియన్ పరిధిలో ఉన్న తొమ్మిది డిపోలలో ఇప్పటివరకు 9 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆదైన రవాణా చార్జీలు మొత్తం 403 కోట్ల 70 లక్షల నిధులను ప్రభుత్వం భరించిందని ఎమ్మెల్యే గారు.హనుమకొండ అభివృద్ధికి ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకెళ్లి 100 కోట్ల నిధులతో బస్టాండ్ అభివృద్ధికి, కాజీపేట రైల్వే అధికారులతో మాట్లాడి కాజీపేటలో నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్,టి జి ఎస్ ఆర్ టి సి ఆర్ఎం విజయభాను,డిప్యూటీ రీజినల్ మేనేజర్ లు భాను కిరణ్,మాధవ రావు,డిపో మేనేజర్ లు మోహన్ రావు,భూక్యా దరం సింగ్,అకౌంట్ ఆఫీసర్ రవీందర్,ఆర్టీసీ కార్మికులు అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు బస్తాలలో తెచ్చిన పత్తిని కూడ సిసిఐ విధిగా కొనుగోలు చేయాలి

**-తెలంగాణా రైతు సంఘం -రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్**

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 05 (తరంగాలు)**

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్రం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి పత్తి రైతుల అమ్మకపు సమస్య పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ అధికారులు పత్తికి మద్దతు ధర కింటాకు 7,521 ప్రకటించి కొనుగోలు చేస్తున్నారు సిసిఐ వారు లూజు పత్తిగా తీసుకొస్తేనే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు వ్యవసాయ మార్కెట్ కు ఆనవాయితీ ప్రకారంగా గన్నిసంచులలోనే పత్తిని తొక్కుకొని తీసుకొస్తున్నారు ఇట్టి పత్తిని కొనుగోలు చేయమని సిసిఐ అధికారులు చేతులెత్తేయడం వలన రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు పంటను అమ్ముకోవడం జరుగుతుంది దీనివలన



క్వింటాలు ఒకంటికి వెయ్యి రూపాయల నుండి 2000 వరకు నష్టపోతున్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో తీసుకొచ్చిన పత్తి బస్తాలను కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని దరఖాస్తులో పేర్కొనడం జరిగింది రైతులు లూజు పత్తిని జిన్నింగ్ మిల్లు యజమానులకు అమ్మచూపగా మిల్లు యజమానులు కొంత దిగుమతి చేసినాక బాగా లేదని పేరుతో పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది. దీనివలన రైతులు మోసపోతున్నారు దీన్ని కట్టడి చేయవలసి ఉంది. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్కు నేరుగా రైతులు తీసుకురావడం వలన రైతులు పంటకు ఎక్కువ ధర అన్న వ్యాపారస్తులకు లేదా సిసిఐ కి అమ్ముకునే విధంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషనర్ చైర్మన్ కోదండరాం రెడ్డికి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరపున ఈరోజు వినతి పత్రం ద్వార తెలియ చెయడం జరిగింది.

# ఘనంగా హైగ్రీవాచారి 28 వ వర్ధంతి




**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 05 (తరంగాలు)**

మాజీ మంత్రి కాంగ్రెస్ దిగ్గజం హైగ్రీవాచారి 28 వ వర్ధంతి సందర్భముగ ఘనంగా నివాలర్పించారు,హైగ్రీవాచారి సేవలను కొనియాడుతూ శాసన సభ్యులు నాయిని రాజేందర్రెడ్డి,యంయల్సి బస్వరాజ్ సారయ్య,ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్రెడ్డి,మాజీ శాసన సభ్యులు ఆరెల్లి మోహన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, సీనియర్ నాయకులు మాట్లాడుతూ వారి వల్ల వరంగల్ లో కాంగ్రెసు పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని,నిజమైన స్వాతంత్ర్య సమరయోధులు అని దేశంకోసం, తెలంగాణ కోసం నైజాం లకు వ్యతిరేక పోరాటంలో ఉమ్మడి రాష్ట్రంలో అండర్గ్రౌండ్ లో ఉండి ప్రాణాలకు తెగించి పనిచేశారని,అనేక మందిని రాజకీయ నాయకులుగా తయారు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రేపల్లె శ్రీనాథ్,సునిల్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**నర్సింహులపేట డిసెంబర్ 5 తరంగాలు**

నర్సింహుల పేట మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం ను మండల విద్యాధికారి రాంమోహన్ రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు కేవలం శరీరానికి మాత్రమే తప్ప మానసికంగా కాదని , దివ్యాంగులు విభిన్న నైపుణ్యం కలవారు అన్నారు. అలాగే దివ్యాంగుల తల్లిదండ్రులు మనో ధైర్యం తో ఉండి వారి చదువు కు తో సహకరించాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల ఐఇడి కోఆర్డినేటర్ యాకంబరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న రకాల దివ్యాంగుల కోసం అనేక రకాల వసతులు వీల్ చైర్ , చెవిటి మిషిన్ , సంక కర్రలు , అలవెన్స్ లను కల్పిస్తున్నది. ఈ వసతులను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి , వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పూర్ణ చందర్ , కృష్ణ , శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి , శ్రీను , ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయురాలు ప్రియాంక , అరుంధతి , ఎమ్మార్సి సిబ్బంది లక్ష్మీ , నరహరి , రవి , వీరన్న , సైదులు , విద్యార్థుల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యల ను పరిష్కరించాలి

**- గజ్జెల రామ్ కిషన్**



**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు**

టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రాంకిషన్,తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.పంచాయతీ కార్యదర్శుల సమస్యలలో ప్రధాన సమస్యలు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన జే పి ఎస్ లను రెగ్యులరైజేషన్ చేయుటకు,ఒపీస్ ల జీతాలు ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లించాలని,అర్హులైన ఓ పి ఎస్ ల ను జేపీఎస్ లగా కన్వర్షన్ చేయాలని,గ్రామ పంచాయతీలలో గత 15 నెలలుగా పెండింగ్లో ఉన్న చెక్కులను విడుదల చేయుటకు, గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం తరపున నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తానని ఉద్యోగులుగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని వారన్నారు.ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గా జే.వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం,తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కల్లేపు సదానందం,టిఎన్జి ఓస్ జిల్లా నాయకులు రామకృష్ణ, గణేష్,పంచాయతీ కార్యదర్శులు సంఘ నాయకులు కిరణ్,రాజు, విజేందర్,వీరేష్,సురేష్,అనిల్, అనిల్ కుమార్ పాల్గొన్నారు

# ఎంసిపిఐ(యూ) ధర్నా - ఆరు గ్యారెంటీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్




**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 5(తరంగాలు):** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం 05-12-2024 ఎంసిపిఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంసిపిఐ(యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడారు. వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అందులో కేవలం మహిళలకు ఉచిత బస్సు పాస్ మాత్రమే అమలు చేయడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తక్షణం డిమాండ్లు:**

వృద్ధులకు రూ. 4000 మరియు వికలాంగులకు రూ. 5000 పింఛన్లను వెంటనే అమలు చేయాలి.

పేద మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వాలని వాగ్దానం అమలు చేయాలి.

కౌలు రైతులకు కార్డులు పంపిణీ చేసి వారికోసం సంవత్సరానికి రూ. 15,000 అందించాలి.

వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000 ఇస్తామని హామీ నెరవేర్చాలి.

రద్దు చేసిన 3000 బస్సులను పునరుద్ధరించి, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తక్షణమే ఈ సేవలు అందించాలి.రైతు బంధు సాయాన్ని 10 ఎకరాలు కలిగిన అర్హులైన రైతులందరికీ అందించాలి.రైతు రుణమాఫీ మిగిలిన మొత్తాన్ని వెంటనే అమలు చేయాలి.నిరుద్యోగ భృతి రూ. 5000 ప్రతి నిరుద్యోగునికి చెల్లించాలని డిమాండ్ చేశారు.

**ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై విమర్శలు:**

ప్రజాస్వామ్య పునరుద్ధరణ పూర్తిగా విఫలమైందని, అడవుల్లో అమాయక ప్రజలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిలిపివేయాలని అన్నారు.ప్రజలపై జరుగుతున్న నిర్బంధ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతి, చంద్రకళ, భరత్, నాయకులు మురళి, ప్రేమ్ కుమార్, ప్రశాంత్, కిరణ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన వారికే దక్కిన ఫలితం

**-జాడి రాజేందర్, యువజన కాంగ్రెస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి**



**చెన్నూర్, డిసెంబర్ 05. (తరంగాలు)** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన యువతకే నేడు యువత సరైన గౌరవాన్ని అందించారని, కాంగ్రెస్ చెన్నూరు యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఇటీవలే జరిగిన యువజన ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గెలుపు కోసం కృషి చేసిన జిల్లా నాయకులకు, మండల నాయకులకు,మరియు గ్రామ నాయకులకు,యువతకు మరియు స్నేహితులకు, వెన్నంటి ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు,కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోసించిన కాలంలో తనతో పాటు కృషి చేసిన సోదారి రాజబాపును చెన్నూరు మండల అధ్యక్షుడుగా, జాడి ప్రేమ్ చంద్ ను చెన్నూర్ మండల ఉపాధ్యక్షుడిగా, జనగామ శ్రీనివాస్ ను మండల ప్రధాన కార్యదర్శిగా యువత ఆశీర్వదించారని, తమపై అభిమానంతో ఓటు వేసి గెలిపించిన యువత కోసం అనునిత్యం కృషి చేస్తామని, నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ ఉపాధి కల్పనే ద్యేయంగా ముందుకు సాగుతామని రాజేందర్ పేర్కొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి**





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 05(తరంగాలు):** మిర్యాలగూడ టౌన్ చర్చి రోడ్డు నివాసులు కాశీమళ్ళ సామెలు వివాహ విందు వారి స్వగృహము నందు జరిగినది మరియు సూర్య రైస్ ఇండస్ట్రీస్ ఎం.డి ఇనుగుర్తి మోహన్ రావు కుమారుడి వివాహ హౌసింగ్ బోర్డు ఎస్పి కన్వెన్షన్ హాల్ నందు జరిగింది. అలాగే హౌసింగ్ బోర్డు నివాసులు పశ్య మనోహర్ రెడ్డి కుమారుడి వివాహం టి ఎన్ ఆర్ గార్డెన్స్ నందిపహాడ్ లో జరిగినది.. ఆదేవిధముగా రామచంద్రగూడెం కు చెందిన సింగారపు సత్తిరెడ్డి కూతురి వివాహ0 ఎస్ వి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో జరిగింది.అదేవిధంగా వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన కల్లుట్ల ఓబి రెడ్డి కూతురి ప్రధాన కార్యక్రమం వారి స్వగృహం నందు జరిగింది. ఇట్టి వివాహ శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు మరియు మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.వారి వెంట నల్లగొండ రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిపి నూకల సరళ హనుమంతు రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ర్యాంబో శ్రీనివాస్ రెడ్డి,బారెడ్డి అశోక్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పశ్య శ్రీనివాస రెడ్డి, మన్నెం శ్రీనివాస రెడ్డి, తీరందాసు విష్ణు,యర్రమళ్ళ దినేష్, నల్లగంతుల నాగభూషణం, చార్లీ, మాలావత్ రవీందర్ నాయక్, దుండిగాల శ్రీనివాస్, మల్లా రెడ్డి తదితరులు ఉన్నారు..

# ఆరు హామీలు కాదు..420 అబద్ధాలు...







**-వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**హన్మకొండ ప్రతినిధి, 05డిసెంబర్ (తరంగాలు):** కాంగ్రెస్ గ్యారెంటీ ల గారడీని, 6అబద్దాలు.. 66మోసాలు, 420 హామీలను ఎండగడుతూ, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలలు ప్రజలకు తెలిసేలా గురువారం కేంద్ర మంత్రి,తెలంగాణా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి అదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు నుండి మడికొండ వరకు యాత్ర ప్రముఖ్ బన్న ప్రభాకర్ అధ్యక్షతన బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మడికొండలో నిర్వహించిన సభలో ముఖ్య అతిథిలుగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, జిల్లా యాత్ర సహ ప్రముఖ్ జలగం రంజిత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం మోసపూరితంగా ఆచరణ సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి గెలిచిన ఎంఎల్ఏ నాగరాజు పై గురువారం వాటి అమలు పైన ఆలస్యం చేస్తున్న నేపథ్యంలో ఆ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేసేలా బీజేపీ పార్టీ చేసిందని, వందల కొద్ది హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం కేవలం ఆరు హామీల మాట జపిస్తుందని, ఆరు హామీలు కాదు ఇచ్చింది 420 హామీలు అంటూ, కాంగ్రెస్ పార్టీ అనుకోకుండా ఇచ్చిందో లేదా తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు నిర్ణయించి ముందే డిసైడ్ అయిందో తెలవదు కానీ మోసానికి మారుపేరుగా నిలిచే 420 నంబర్ తీరుగా ఈ హామీలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యక్రమాలు ప్రారంభించాలని... కేవలం సాగదీసే ప్రక్రియలకు పాల్పడకుండా, మాటకు కట్టుబడి ఉండి హామీలను నెరవేర్చాలని డిమైండ్ చేశారు. కేవలం 420 హామీలు ఇచ్చి వరంగల్ ప్రజలను మోసం చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పైన ఒత్తిడి తీసుకొస్తామని గంట రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి 46వ డివిజన్ మునిగాల కార్పొరేటర్ సరోజన,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నల వెంకటరమణ,నియోజకవర్గ యాత్ర సహ ప్రముఖ్ నాంపల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్, బిజెపి నాయకులు బండి సాంబయ్య యాదవ్, మహేందర్ రెడ్డి,జడ సతీష్, గడ్డం మహేందర్,పొనగోటి వెంకటరావు,వినోద్, జిల్లా, డివిజన్,మండల అధ్యక్షులు,నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్**



**పర్వతగిరి,05డిసెంబర్ (తరంగాలు):** కాంగ్రెస్ పార్టీని వరంగల్ అర్బన్ జిల్లాలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు.ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్లైన్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందికట్ల అనిల్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ కు ఇటీవల ఆన్లైన్ ఎన్నికలు నిర్వహించారు. బుధవారం ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన గట్టాయిగూడెం నివాసి పైడిపల్లి మహేష్,మండల అధ్యక్షునిగా యానంబైల్ కు చెందిన మెలిగ మహేష్ లు ఎన్నికైనట్లు ప్రకటించారు.గురువారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వచ్చిన నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్వాలతో పాటు మాజీ జడ్పీటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న లు పైడిపల్లి మహేష్, మెలిగా మహేష్ లతో పాటు మండల ఉపాధ్యక్షులు బండి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ లను శాలువా, బొకేలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నూతన కమిటీ యువజనులు నిత్యం ప్రజల్లో ఉంటూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యుజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,డిష్ నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ,బానోత్ బాలాజీ, ఉండేటి దానయ్య, మాలోత్ కోటి నాయక్,నాగారం కాలనీ ప్రసాద్ ,నూనావత్ దేవా ,బ్రహ్మాచారి,కామాచారి,బుడగం రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### యూపీఐ యూజర్లకు గుడ్‌న్యూస్..

**లైట్ వాలెట్ పరిమితి రూ.5వేలకు పెంచిన ఆర్‌బీఐ**




యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5వేలకు పెంచడంతో పాటు ప్రతి రూ.1000 వరకు గరిష్ఠంగా చెల్లింపు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. యూపీఐ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను మరింత ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. యూపీఐ లైట్ ద్వారా.. మొబైల్‌లో ఇంటర్‌నెట్ అందుబాటులో లేకపోయినా చెల్లింపులు చేసుకునేందుకు వీలుంటుంది. అంటే ఆఫ్‌లైన్‌లోనూ చెల్లింపులు చేయొచ్చన్నమాట.ఈ మేరకు 2022 జనవరిలో జారీ చేసిన ఆఫ్‌లైన్ ఫ్రేమ్‌వర్క్ నిబంధనలను ఆర్‌బీఐ బుధవారం సవరించింది. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేనంత వరకు ఆఫ్‌లైన్ విధానంలో చెల్లింపులు జరుగుతాయి. పరిమితి తర్వాత తిరిగి వ్యాలెట్‌లో నగదు జమ చేసుకునేందుకు ఏఎఫ్ఏ ద్వారా ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆర్‌బీఐ పేర్కొంది. యూపీఐ లైట్ అనేది యూపీఐ పిన్ అవసరం లేకుండా తక్కువ మొత్తంలో జరిపే లావాదేవీలకు అనుమతించే వ్యాలెట్. ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ పే కారణంగా డిజిటల్ చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం చెల్లింపులను మరింత విస్తరించేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నది.

# రూ.79వేల మార్క్ దాటిన బంగారం.. మూడో రోజూ వెండి మెరుపులు..!



దేశ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (24 క్యారెట్స్) ధర రూ.300 పెరిగి రూ.79 వేల మార్కును దాటేసి రూ.79,150 వద్ద స్థిర పడింది. బుధవారం 78,850 వద్ద ముగిసింది. రిటైలర్లు, జ్యువెల్లరీ ఆభరణాల తయారీ దారుల నుంచి గిరాకీ పెరగడంతో బంగారం ధరలు పుంజుకుంటున్నాయి. మరోవైపు కిలో వెండి ధర మూడో రోజు పెరిగింది. గురువారం కిలో వెండి ధర రూ.1,300 వృద్ధితో రూ.93,800 పలికింది. బుధవారం కిలో వెండి రూ.92,500 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం ధర రూ.160 తగ్గిపోయి రూ.76,932 వద్ద ముగిసింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో రూ.76,700–77,400 మధ్య తచ్చాడింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.188 తగ్గి రూ.93,105 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 7.20 డాలర్లు వృద్ధి చెంది, 2,669 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర 0.27 శాతం తగ్గి 31.93 డాలర్లకు చేరుకున్నది.

# కొనసాగుతున్న రుపీ పతనం



దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో రూపాయి చారిత్రక కని ష్ఠ స్థాయికా జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు కోల్పోయి 84.75 వద్దకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం వల్లనే కరెన్సీలు పతనం చెందాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.66 వద్ద ప్రారంభమైన రుఫీ–డాలర్ రేటు 64.65–84.76 స్థాయిలో కదలాడింది.

# టీ20ల్లో రుతురాజ్ ఊచకోత..




ప్రస్తుతం భారత్‌లో దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ జరుగుతోంది. ఈ టోర్నీలో యువ ప్రతిభావంతులతోపాటు పలువురు వెటరన్ ఆటగాళ్లు కూడా ఆడుతున్నారు. సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ 20 ట్రోఫీలో 4 ఇన్నింగ్స్‌ల వైఫల్యం తర్వాత, రితురాజ్ గైక్వాడ్ సత్తాచాటాడు. 48 బంతుల్లో 202.08 స్ట్రైక్ రేట్‌తో 97 పరుగులు చేశాడు. అతను కేవలం 3 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. రితురాజ్ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ %%20 ట్రోఫీలో రుతురాజ్ గైక్వాడ్ కేవలం 28 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. మహారాష్ట్ర తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన రితురాజ్ 4 సిక్సర్లు, 4 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో తాను ఫామ్‌లోకి వచ్చినట్లు రుతురాజ్ తెలియజేశాడు. అంతకుముందు ఆడిన 4 ఇన్నింగ్స్‌ల్లో రితురాజ్ 1, 19, 4, 2 పరుగులు మాత్రమే చేశాడు. 48 బంతుల్లో 97 పరుగులతో రితురాజ్ ఇన్నింగ్స్‌తో మహారాష్ట్ర 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. 232 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. రుతురాజ్ గైక్వాడ్ దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు, అయితే అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కడం లేదు. టీమ్ ఇండియా టీ20 టీమ్‌లో విపరీతమైన పోటి నెలకొంది. రుతురాజ్ గైక్వాడ్ ముందు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, శుభ్‌మన్ గిల్ వంటి ఆటగాళ్లు రేసులో ఉన్నారు. సయ్యద్ ముస్తాక్ అలీలో అభిషేక్ శర్మ కూడా 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మిగతా వాళ్లలో రాహుల్ త్రిపాఠి(13) విఫలం అయ్యాడు. సిద్ధార్థ్ మాత్రే మెరుపు ఇన్నింగ్స్(19 బంతుల్లో 32) చేశాడు. ధన్‌రాజ్ షిండే(14 బంతుల్లో 32) ధనాధన్ బ్యాటింగ్‌తో ఆఖరి వరకు అజేయంగా నిలిచారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది.

# జూనియర్ ఆసియాకప్ హాకీ టోర్నీలో ఛాంపియన్‌గా భారత్

**ఫైనల్లో 5–3 తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చిత్తు వరుసగా మూడో టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత్**



జూనియర్ ఆసియాకప్ హాకీ టోర్నీలో భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్లో భారత్ 5–3 తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో వరుసగా మూడో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఓవరాల్‌గా భారత్‌కు ఇది ఐదో టైటిల్. గతంలో భారత్ 2004, 2008, 2015, 2023లో విజేతగా నిలిచింది. భారత్ తరఫున అర్జిత్ నాలుగు గోల్స్(4వ నిమిషం, 18వ, 47వ, 54వ నిమిషం)తో సత్తా చాటగా.. దిల్ రాజ్ సింగ్(19వ) ఓ గోల్ కొట్టాడు. పాకిస్థాన్ తరఫున సుఫియాన్(30వ నిమిషం, 39వ నిమిషం) రెండు గోల్స్ నమోదు చేయగా.. హనన్ షాహిత్(3వ నిమిషం) ఓ గోల్ నమోదు చేశాడు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఆట ప్రారంభమైన మూడో నిమిషంలోనే పాకిస్థాన్ గోల్ నమోదు చేసి దూకుడు కనబర్చింది. అయితే నిమిషం వ్యవధిలోనే అర్జీత్ భారత్‌కు గోల్ అందించాడు. దాంతో స్కోర్లు సమమయ్యాయి. ఇరు జట్లు తీవ్రంగా ప్రయత్నించినా.. ఫస్ట్ క్వార్టర్‌లో మరో గోల్ నమోదు కాలేదు. రెండో క్వార్టర్ ఆరంభంలోనే అర్జీత్ సింగ్ మరో గోల్ కొట్టగా.. నిమిషం వ్యవధిలోనే దిల్‌రాజ్ సింగ్ మరో గోల్‌తో భారత్ ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. రెండో క్వార్టర్ చివర్లో సుఫియాన్ గోల్ నమోదు చేయడంతో ఫస్టాఫ్ ముగిసే సరికి భారత్ 3–2తో ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లోనూ ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకునేందుకు ప్రయత్నించాయి. ఈ క్రమంలో సుఫియాన్ 39వ నిమిషంలో గోల్ నమోదు చేసి స్కోర్లను సమం చేశాడు. దాంతో మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారింది. చివరి క్వార్టర్ ఆరంభంలోనే అర్జీత్ సింగ్ గోల్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. మరో ఏడు నిమిషాల వ్యవధిలో మరో గోల్ కొట్టి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఆట చివరి 6 నిమిషాల్లో గోల్ కోసం పాకిస్థాన్ ప్రయత్నించినా సాధ్యం కాలేదు.

## స్పోర్ట్స్

### సీజన్–11లో తెలుగు టైటాన్స్‌కు మరో ఓటమి




ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) సీజన్–11లో తెలుగు టైటాన్స్‌కు మరో ఓటమి ఎదురైంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 33–36తో యూపీ యోధాస్ చేతిలో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ ఆరంభం నుంచి అసాధారణ ప్రదర్శన కనబర్చిన తెలుగు టైటాన్స్ కీలక సమయంలో చేతులెత్తేసి ఓటమికి తల వంచింది. ఆరంభంలో దూకుడుగా ఆడిన తెలుగు టైటాన్స్ ఫస్టాఫ్ ముగిసే సమయానికి 17–10తో ఆధిక్యంలో నిలిచింది. రైడింగ్, ట్యాక్లింగ్‌లో సత్తా చాటి యూపీ యోధాస్‌ను ఒకసారి ఆలౌట్ కూడా చేసింది.కండాఫ్‌లో జూలు విధిల్చిన యూపీ యోధాస్ దూకుడుగా ఆడింది. వరుస పాయింట్లతో తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేసి ఆధిక్యంలో దూసుకెళ్లింది. మధ్యలో తెలుగు టైటాన్స్ పుంజుకొని యూపీ యోధాస్‌ను ఆలౌట్ చేయడంతో స్కోర్లు సమమయ్యాయి. మ్యాచ్ టైగా ముగుస్తుందని అంతా అనుకున్నారు. కానీ చివర్లో యూపీ యోధాస్ వరుస పాయింట్లతో పై చేయి సాధించడంతో పాటు విజయలాంఛనాన్ని పూర్తి చేసింది. యూపీ తరఫున సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ గగన్ గౌడ(15)తో పాటు భవానీ రాజ్‌పుత్(6) సత్తా చాటారు. తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్(11), మంజీత్(7) రాణించినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం తెలుగు టైటాన్స్ పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటి వరకు 16 మ్యాచ్‌లు ఆడిన తెలుగు టైటాన్స్ 9 విజయాలు సాధించి ఏడింటిలో ఓటమిపాలైంది. మరోవైపు యూపీ యోధాస్ 15 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, ఒక టైతో ఐదో స్థానంలో నిలిచింది. మరో మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 39–32 తేడాతో హర్యానా స్టీలర్స్‌ను ఓడించింది. బెంగాల్ తరఫున మనీందర్ సింగ్(11), ప్రణయ్ రానే(6), మయుర్ కదమ్(5) రాణించారు. హర్యానా తరఫున వినయ్(10), శివమ్ పటారే(8) రాణించినా ఫలితం లేకపోయింది. ఆరంభం నుంచి ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దాంతో ఫస్టాఫ్ ముగిసే సరికి 17–17తో సమంగా నిలిచాయి. సెకండాఫ్‌లో దుమ్మురేపిన బెంగాల్.. హర్యానాను ఆలౌట్ చేసి పై చేయి సాధించింది.

MOVIES TIME

శుక్రవారం 6 ,డిసెంబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper





# ఓటీటీలోకి అలియాభట్ జిగ్రా

బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా'. ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది. ఈ విషయం సత్యభామకి తెలియడంతో తన తమ్ముడిని కాపాడుకునేందుకు హాన్షదావోకి వెళుతుంది. అయితే సత్య అక్కిడికి వెళ్లాక ఆమెకు ఎదురైన పరిస్థితులేంటి? తన తమ్ముడిని మరణశిక్ష నుంచి తప్పింది బయటకు తీసుకువచ్చిందా.. అసలు అంకుర్ డ్రగ్స్ కేసులో ఎలా ఇరుక్కున్నాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# ఆ అమ్మాయిలా పోరాడండి

–నాగచైతన్య వివాహంపై సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్




అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పోస్ట్ ఆసక్తికరంగా మారింది. సామ్ సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తినింపే వీడియోలు, కొటేషన్‌లూ పంచుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి వీడియో ఒకటి ఇన్‌స్టా స్టోరీస్‌లో తాజాగా షేర్ చేసింది. ఈ వీడియోలో ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య కుస్తీ పోటీ జరుగుతోంది. మొదట్లో ఆ అబ్బాయి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆటలోకి దిగుతాడు. చివరికి అమ్మాయి చేతిలో ఓడిపోతాడు. ఈ వీడియో షేర్ చేసిన సామ్.. 'ఈ అమ్మాయిలా పోరాడండి' అంటూ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం పోస్ట్ వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.



# బర్త్ డే స్పెషల్.. డీజే టిల్లు భామ టైసన్ నాయుడు లుక్ వైరల్

టాలీవుడ్ యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ చిత్రాల్లో ఒకటి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న టైసన్ నాయుడు ( Tyson Naidu ). భీమ్లానాయక్ ఫేం సాగర్ కే చంద్ర దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు భామ నేహా శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా బర్త్ డే సందర్భంగా విషెస్ తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు మేకర్స్. సూపర్ కూల్ గ్లామరస్ లుక్‌లో మెరిసిపోతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 14 రీల్స్ బ్యానర్‌పై రామ్ ఆచంట–గోపి ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టైసన్ నాయుడు టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. యాక్షన్ ప్యాక్‌డ్ గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో బెల్లంకొండ డీఎస్పీగా కనిపించబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేసింది. బెల్లంకొండ పోలీసాఫీసర్‌గా నటించిన రాక్షసుడు సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి ఖాకీ చొక్కా వేసుకోబోతుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.




# రాంచరణ్ గేమ్ ఛేంజర్‌లో మెయిన్ హైలెట్ ఇదేనట..!

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ . స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాను 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు.ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా ఒకో పాటను విడుదల చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతోంది రాంచరణ్ టీం. తాజాగా ఈ చిత్రానికి హైలెట్‌గా నిలిచే సన్నివేశం ఒకటి ఉందన్న వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ సీన్‌లో రాంచరణ్ చెప్పే లెంగ్తీ డైలాగ్ ఒకటి సినిమాకే మెయిన్ హైలెట్‌గా ఉండబోతుందని ఫిలినగర్ సర్కిల్ సమాచారం. అంతేకాదు ఈ సీన్‌లో రాంచరణ్ డైలాగ్ డెలివరీ చూసి ప్రేక్షకులంతా ఆశ్చర్యపోవడం పక్కా అట. శంకర్ సినిమా అంటే పవర్ ఫుల్ డైలాగ్స్ ఉంటాయని తెలిసిందే. మరి రాంచరణ్‌తో ఎలాంటి డైలాగ్స్ చెప్పిస్తాడని అందరిలో ఉత్కంఠ నెలకొంది ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తుండగా..ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**